ప్రజాశక్తి
ఆదివారం 19 మార్చి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వానైె వెంటాడుతున్న నష్టం..

మాచర్ల మండలంలో మిర్చి పట్టాలపై నిలిచిన నీరు

గాలి.. వానకు నేలకూలుతున్న చెట్లు.. తడిసిపోతున్న పంటలు - కాపాడుకోవడానికి నానా అవస్థ పడుతున్న రైతులు

ప్రజాశక్తి గుంటూరు, పల్నాడు జిల్లాల విలేకర్లు

వాతావరణంలో మార్పులు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దీనికితోడు తీవ్రంగా వీస్తున్న గాలులతో మరింత నష్టం వాటిల్లుతోంది. గుంటూరు పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు, ఈదురు గాలులకు పంటలు దెబ్బతిని రైతులు నష్టాలు మూటగట్టుకుంటుండగా... విద్యుత్ సరఫరా, రాకపోకలకు అవాంతరాలతో సామాన్య ప్రజానీకం అవస్థ పడ్డారు.

ఈదురు గాలులకు రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం, అనుపాలెం, రాజుపాలెం గ్రామాల్లోని మామిడి చెట్లు వేర్లతో పెకిలించుకుని నేలకూలాయి. సుమారు 200 ఎకరాల్లో మామిడి కాయలు నేల రాలయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంట నేలపాలవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కోటనెమలిపురి వద్ద గుంటూరు-మాచర్ల రహదారిపై భారీ వృక్షాలు విరిగిపడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

మండల కేంద్రమైన నకరికల్లులో శనివారం సాయంత్రం ఈదురు గాలులు 10 నిముషాలపాటు

▶ 2లో

పెదనందిపాడులో తడిచిన పొగాకు తాళ్ళను చూపిస్తున్న రైతు, రాజుపాలెం మండలంలో కూలిపోయిన మామిడి చెట్లు

అంగన్వాడీలను వేధిస్తున్న పోలీసులు

- ఇళ్లకు వెళ్లి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటి?
- ఎంత నిర్బంధం విధించిన మహాధర్నాకు వెళ్లితీరుతాం
- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

మహా ధర్నాకు వెళ్లడానికి వీల్లేదు.. మీ నాయకులు ఎవరు? ఎక్కడుంటారు? ధర్నాకు ఎంతమంది వెళ్లాలని ప్లాన్ వేశారు...? తదితర ప్రశ్నలతో పోలీస్ ఇంటెలిజెన్స్ వర్గాలు అంగన్వాడీలను రెండ్రోజులుగా వేధిస్తున్నారని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి మండిపడ్డారు. అంగన్వాడీ వర్కర్లకు నోటీసులు ఇవ్వడానికి వారిళ్లకు పోలీసులు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశాలపై స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం విలేకర్లతో మాట్లాడారు. అంగన్వాడీలు ప్రచార ఆర్భాటం కోసం ధర్నా చేయడం లేదని, సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, మరోవైపు ఆందోళనపై నిర్బంధాలు ప్రయోగిస్తోందని, ఇందుకు పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తోందని విమర్శించారు. డబ్బులు ఖర్చవకుండా పరిష్కరించే సమస్యలుంటే చెప్పండంటూ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అనడం విడ్డూరమని విమర్శించారు. ఎన్ని నిర్బంధాలు విధించినా, ఎన్ని కుట్రాలు చేసిన విజయవాడ మహాధర్నాను విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు. అర్ధరాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లి అంగన్వాడీలను పోలీసులు బెదిరిస్తున్నారని, ఈ చర్యలు మానుకోవాలని కోరారు. నిర్బంధాలపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో కంటే అధికంగా వేతనం ఇస్తామని హామీనిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు అంగన్వాడీలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ముఖ హాజరు యాప్ రద్దు చేయాలని, ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాలని కోరారు. దేశంలో మూడు రాష్ట్రాల్లో గ్రాట్యుటీ అమలు చేస్తున్నారని, రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ మాట తప్పను.. మడమ తిప్పను.. ఒక్క అవకాశం

▶ 2లో

5 లో

మంగళగిరిలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

5న ఢిల్లీలో కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయండి

ప్రచారంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

పారిశుధ్య కార్మికులకు సదుపాయాలన్నీ కల్పించాలి

కాంట్రాక్ట్ సంస్థకు సిఆర్‌డిఎ కమిషర్ ఆదేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

సిఆర్‌డిఎ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్ట్ సంస్థను సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. సిఆర్‌డిఎ పరిధిలోని మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాలలో, సచివాలయం, హైకోర్టులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రత, భవిష్యనిధి వంటి తదితర చర్యల్లో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విద్యతోనే ప్రగతి సాధ్యం

- విద్యార్థులతో పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్
- ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని సూచన
- ఉన్నత చదువులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన
- వ్యవసాయాన్ని లక్ష్యంగా చెప్పింది ఒక్క విద్యార్థే

ప్రజాశక్తి-నరసరావుపేట

సమాజ ప్రగతి, కుటుంబ అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, లక్ష్యాలను

▶ 2లో

నేతి వెంకన్న స్వామి ఆలయంలో మంత్రులు రాంబాబు, రోజా

ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-రాజుపాలెం

పల్నాడు తిరుమలగా పేరొందిన దేవరంపాడు లోని మత్స్యావతార నేతి వెంకన్న స్వామిని నాల్గవ శనివారం తిరునాళ్ళ సందర్భంగా రాష్ట్ర మంత్రులు రోజా, అంబటి రాంబాబు శనివారం దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అంబటి రాంబాబు కృషి చేస్తున్నారని చెప్పారు.

ఎన్ఎస్ ఉద్యాన కళాశాల విద్యార్థుల రైతు సదస్సు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని నారాకోడూరులో ఉద్యాన పని అనుభవం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ ఉద్యాన కళాశాల మార్కాపురం విద్యార్థులు శనివారం రైతు సదస్సు నిర్వహించారు. శనివారం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం (ఆర్ హెచ్ డబ్ల్యు ఈ ఎఫ్) నిమిత్తం పరిశోధనా స్థానం బాపట్ల ఎన్ఎస్ ఉద్యాన కళాశాల మార్కాపురం విద్యార్థులను నియమించారని చేబ్రోలు మం డల ఉద్యాన శాఖ అధికారి ఉష తెలిపారు.

విద్యతోనే ప్రగతి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

సాధించడంతోపాటు సమాజానికీ సేవ చేయాలని సూచించారు. 'ఎ డే విత్ కలెక్టర్' కార్యక్రమంలో భాగంగా 9, 10 తరగతి విద్యార్థులతో కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. విద్యార్థులను పరిచయం చేసుకుని, వారి లక్ష్యాలేమిటో అడిగి తెలుసుకున్నారు. టీచర్లవుతామని నలుగురు, డాక్టర్లమవుతామని 16 మంది, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లవ్వాలని 15 మంది, సివిల్ ఇంజినీర్లవుతామని ఇద్దరు, ఐపిఎస్‌లుగా ఏడుగురు, ఐఎఎస్‌లుగా 11 మంది ఆర్మీ ఆఫీసర్‌గా ఇద్దరు, యూట్యూబర్‌గా ఒకరు, వ్యవసాయంలో ఒకరు, బ్యాంకు మేనేజర్‌గా ఒకరు తమ లక్ష్యాలను వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల నుండి కలెక్టర్ ప్రశ్నలు స్వీకరించి వాటికి సమాధానం ఇచ్చారు. కలెక్టర్ స్థాయికి రావడం వెనక ఉన్న కష్టం, కృషి, పట్టుదలపై పలువురు విద్యార్థులు ప్రశ్నలు అడగగా వాటినీ కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థీ లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకోవాలని, వాటిని సాధించడానికి అన్ని అంశాలపైనా పట్టు సాధించాలని చెప్పారు. ఉన్నత చదువులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చిన్నప్పటి నుంచే సమాజంపై అవగాహన పెంచుకోవడంతోపాటు, విద్యలో నైపుణ్యం సాధించాలన్నారు. సమయపాలన పాటించాలని, వేసవి సెలవల్లో వివిధ పోటీ పరీక్షల పేపర్లను పరిశీలించుకోవాలని సూచించారు. వార్తా పత్రికలు చదవడం అలవర్చుకోవాలని, వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన వారి కథలు, ఇంటర్వ్యూలు చదవలాని చెప్పారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు తెలుసుకోవాలన్నారు. అందరూ ఉన్నతస్థాయికి ఎదిగి తల్లిదండ్రులతోపాటు ఊరికి, చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లోని సృజనను వెలికితీసేలా పలు ప్రశ్నిలు అడిగా నేర్పుగా సమాధానం చెప్పిన వారికి బహుమతులిచ్చారు.

రాష్ట్రస్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో

ఎపిఆర్‌జెసి విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి- విజయపురిసౌత్

ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ఎపిఆర్ జెసిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి.నాగేశ్వరరావు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ జి.రంగా చార్యులు శనివారం తెలిపారు. నాగేశ్వరరావుకు ధ్రువపత్రం, పతకాన్ని అందించి అభినందించారు. ఇందుకు సహకరించిన గణితం అధ్యాపకులు ఎస్.శరత్‌బాబు, కె.లింగేశ్వరరావు, నాగార్జుననూ అభినందించారు. కార్యక్రమంలో మల్లికార్జున, కుమార్, రాజేశాఖర్, చంద్రశేఖర్, శ్రీనునాయక్, గోపయ్య, వేణుగోపాల్, పుల్ల య్య, లాలబహుదూర్, శ్యామ్, ఎల్లారెడ్డి, సుబ్బారెడ్డి, జానీ, వెంకటేష్ పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు పతకం ఇచ్చి అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

వానై వెంటాడుతున్న నష్టం..

(మొదటి పేజీ తరువాయి)

అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై బోల్తా పడిన లారీ,కుప్పకూలిన కోళ్ల ఫారం

బీభత్సం సృష్టించాయి. విద్యుత్ స్తంభాలు, దశాబ్దాల నాటి చెట్లు నేలకొరిగాయి. రారీ బోల్తా పడగా కోళ్లఫారం కుప్ప కూలి కోళ్లు మృత్యువాత పడ్డాయి. వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన నకరికల్లులో సాయంత్రం 3.30 గంటల వరకూ వాతావరణ ప్రశాంతంగానే ఉంది. ఆ తర్వాత కొద్దిసేపు భారీ ఈదురుగాలులు వీచాయి. ఈ ధాటికి నర్సింగపాడు రోడ్డులోని సుమారు 50 ఏళ్లనాటి 15 భారీ చింత చెట్లు నేలకూలాయి. వాటి కిందఉన్న చిన్నచిన్న దుకాణాలన్నీ దెబ్బతినడంతో వాటి నిర్వహణ ద్వారా కొన్నేళ్లుగా జీవనోపాధి పొందుతున్న వారికి నష్టం వాటిల్లింది. పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వాస్పత్రి వద్ద చెట్లూ నేలకూలాయి. కొన్ని చెట్లు విద్యుత్ తీగల మీద పడడం, కొన్ని విద్యుత్ స్తంభాలు సైతం ఒరిగిపోవడంతో నకరికల్లులో విద్యుత్ సరఫరా నిలిచి అంథకారం అలముకుంది. వీటన్నింటినీ సరిచేసి విద్యుత్‌ను సరఫరా చేయడానికి ఒకరోజు పడుతుందని విద్యుత్ శాఖాధికారులు తెలిపారు.

ఇదిలా ఉండగా గాలుల ధాటికి అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిలో భారీ వాహనం బోల్తా పడింది. చెన్నయ్ నుండి హైదరాబాద్‌కు ఫ్రిజ్‌ల లోడుతో వెళ్తున్న లారీ శ్రీరాంపురం వద్ద ఒక్కసారిగా బోల్తా పడడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పడిపోయిన లారీని పొక్లెయినర్ సాయంతో పక్కకు తీయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. లారీలోని ఇద్దరికి గాయాలవడంతో 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రదేశానికి సమీపంలోనే ఓ కోళ్లఫారం కుప్పకూలిపోవడంతో అందులోని సుమారు 700 కోళ్ళు చనిపోయినట్లు తెలిసింది. చెట్లు కూలి అంతా అస్తవ్యస్తంగా మారడంతో స్థానికులు కొందరు అర్ అండ్ బి అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా తర్వాత వస్తామని చెప్పారు. శనివారం మండలంలో 2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ సురేష్ తెలిపారు.

పెదనందిపాడు మండలంలో పాలపర్రు, నాగులపాడు, వరగాని, అన్నపర్రు, ఏబీ పాలెం, కత్రపాడు, పెదనందిపాడు, గోగులమూడి గ్రామాల్లో పెద్ద ఎత్తున పొగాకు సాగవుతోంది. ఆకు విరిచి పొలాల్లోనే పందిళ్లు వేశారు. అయితే రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో పందిళ్ల మీదున్న పంట తడిసింది.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు, రాజుపాలెం మండలంలో నేలరాలిని మామిడి పంట

మూడేళ్లుగా మిర్చి సాగులో తెగుళ్లు, అధిక వర్షాలతో నష్టాలపాలైన తాము ఈ ఏడాది పొగుకు సాగు చేయగా ఈ ఆశలపైనా వర్షాలు నీళ్లు చల్లాయని రైతులు వాపోతున్నారు. వర్షం వల్ల ఎండబెట్టిన పొగాకు తాళ్లు తడిచి నాణ్యత దెబ్బతింటుందని, ఆకు మీద జిగురు వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. మాచర్ల మండలంలోని పలు ప్రాంతాల్లో మిర్చిని కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థ పడుతున్నారు.

టిడిపి విజయోత్సవాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నేడు ఎమ్మెల్సీల అభ్యర్థుల విజయం.. రేపు ఎమ్మెల్యేల విజయానికి సంకేతం అని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు వై వి ఆంజనేయులు ఉన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక టిడిపి ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయోత్సవ సభలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో రాయల సీమ తూర్పు నియోజకవర్గం ఉత్త రాంధ్ర శాసనమండలి,రాయల సీమ పచ్చిమ నియోజకవర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు భారీ ఆదిక్యతతో విజయం సాధించారు.ఈ విజయాన్ని పురస్కరించుకొని వై వి ఆంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల సమక్షంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. తొలుత కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. అనంతరం సంతనూతలపాడు, పర్చూరు నియోజకవర్గాలకు పార్టీ పరిశీల కులుగా పని చేసిన చౌట శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవిలను ఘనంగా సత్క రించి అభినందించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు కె.రామకృష్ణ, ఎ.అమరేశ్వర రావు, బి.నాగేశ్వరరావు, పి.పెద్దిరాజు, ముప్పాళ్ళ మాజీ ఎంపిపి పి.నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.ఆంజనేయులు, జి.అప్పారావు, ఎ.వెంకటరామయ్య, కౌన్సిలర్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట: పట్టణంలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయం నుండి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు పాల్గొన్నారు. **చిలకలూరిపేట:** టీచర్లను అధికార పార్టీ వారు బెదిరించి, భయపెట్టి శాసనమండలి ఎన్నికల్లో స్వల్ప లక్ష్యంతో గెలిచారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు.స్థానిక పండరీపురంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. **చేబ్రోలు:** మండలంలోని వడ్లమూడి అడ్డరోడ్డు ఎన్టీఆర్ గారి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు స్వీట్లు పంచుకుని ఆనం దోత్సవాలు జరుపు కున్నారు. కార్య క్రమంలో టిడిపి చేబ్రోలు మండల అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.**పొన్నూరు రూరల్:** పట్టణంలోని పొన్నూరు నియో జకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంచుకుని ఆనందోత్సవాలు జరుపు కున్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, బి.బాబు రావు పాల్గొన్నారు. **విజయపురి సౌత్:** విజయపురి సౌత్ లో టిడిపి కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాచర్ల మండల టిడిపి అధ్యక్షుడు నేరేటి వీరా స్వామి యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ కె.కోటేశ్వర రావు,బి. వెంక టేశ్వర్లు చౌదరి తదితరులు పాల్గొన్నారు. **దాచేపల్లి:** నారాయణపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తంగెడ రోడ్డు మీదుగా మెయిన్ బజార్ వరకు టిడిపి నాయకులు భారీగా బైక్ ర్యాలీ నిర్వ హించారు.

సత్తెనపల్లిలోని పార్టీ కార్యాలయంలో సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు

అంగన్వాడీలను వేధిస్తున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వండి అంటూ ఓట్లేయించుకున్న జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నాను జయప్రదం చేసి తీరుతామని, ఎక్కడైనా నిర్బంధిస్తే అక్కడే ధర్నాలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నరసరావుపేట ప్రాజెక్టు అధ్యక్షులు ఎం.కవిత, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రత్యేక లోక్ అదాలత్‌లో 72 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ వైవిఎస్‌బిజి పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం జిల్లాకోర్టు ప్రాంగణంలో 'వివాహ సంబంధిత కేసులకు స్పెషల్ (ప్రత్యేక) లోక్ అదాలత్' నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా జరిగిన ఈ అదాలత్‌లో జిల్లాలోని వివిధ న్యాయ స్థానాలలో పెండింగ్ ఉన్న రాజీ పడదగిన కేసులు పరిష్కరించారు. ఈ ప్రత్యేక లోక్‌అదాలత్‌లో 22 భరణం కేసులు, 36 వరకట్న నిషేధ చట్టం క్రింద రిజిస్టర్ చేసిన కేసులు, 8 గృహహింస నిషేధ చట్టం క్రింద రిజిస్టర్ అయిన కేసులు, 6 ముందస్తు రాజీ (పిఎల్‌సి) భరణం కేసులు మొత్తం 72 కేసులు పరిష్కరించారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయ వాదులకు, పోలీస్ సిబ్బందికి, ప్రభుత్వ సంస్థలకు కక్షి దారులకు, న్యాయ స్థాన సిబ్బందికి, న్యాయ సేవాధికార సంస్థ, సెక్రెటరీ కే.రత్నకుమార్ ధన్యవాదములు తెలియజేశారు.

కక్షిదారులతో మాట్లాడుతున్న రత్నకుమార్

పురపాలక సంఘ కార్యాలయము, సత్తెనపల్లి.

ఆర్.ఓ.సి. నెం. 106/2019/ఎ1 తేది: 16-03-2023

బహిరంగ వేలం ప్రకటన (రెండవ పిలుపు)

సత్తెనపల్లి పురపాలక సంఘ యాజమాన్యమునకు చెందిన ఈ దిగువనుదహరించిన మార్కెట్లలో 2023-24 ఆర్థిక సంవత్సరములో అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు (12 నెలలు) రుసుము/ ఆశీలు వసూలు చేసుకొను హక్కుకై ది. 25-03-2023 శనివారం ఉదయం 11-00 గం.లకు మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్‌గారిచే గాని లేదా వారిచే అనుమతి పొందిన వారిచే గాని అవసరమైన యెడల తదుపరి దినములలో బహిరంగ వేలము నిర్వహించబడును. మార్కెట్ గెజిట్ నోటిఫికేషన్ నెం.5, తేది : 22-02-2023 నందలి షరతులు మరియు నిబంధనలకు లోబడి బహిరంగ వేలం పాట నిర్వహించబడును. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు రెవిన్యూ విభాగము నందు అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం.	గుత్త వివరములు	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము (రూ.)	దాఖలు పరచవలసిన సాల్వెన్సీ మొత్తము (రూ.)	ప్రవేశరుసుము మొత్త (రూ.)
1.	2	3	4	5
1.	రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ రుసుము వసూలు చేసుకొనే హక్కు	రూ.4,00,000/-	రూ.5,00,000/-	రూ.7,000/-
2.	సంద్రి మార్కెట్ రుసుము వసూలు చేసుకొనే హక్కు	రూ.3,00,000/-	రూ.4,00,000/-	రూ.5,000/-
3.	జంతు వధశాలలు రుసుము వసూలు చేసుకునే హక్కు	రూ.10,000/-	రూ.20,000/-	రూ.3,000/-
4.	మాంసము మరియు చేపల మార్కెట్ నందు రుసుము వసూలు చేసుకునే హక్కు	రూ.15,000/-	రూ.30,000/-	రూ3,000/-
5.	ప్రైవేట్ బస్టాండ్ ఫీజులు వసూలు చేసుకొనే హక్కు	రూ.3,00,000/-	రూ.3,00,000/-	రూ.5,000/-

సం|| కె.షమ్మీ,
కమీషనరు,
సత్తెనపల్లి పురపాలక సంఘం.

కడుపు నొప్పి బాధితుడికి జిజిహెచ్ వైద్యుల ఉపశమనం

ప్రజాశక్తి-గుంటూరు

కడుపు నొప్పితో ఆరేళ్ల నుండి నరకం అనుభవిస్తున్న రోగికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శస్త్ర చికిత్సలు చేసి, నొప్పి నుండి విముక్తి కల్పించారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం, యేల్చూరుకు చెందిన ఎం.సుబ్బారావు గత ఆరేళ్ల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. పసరతిత్తి నాళంలో స్టెంట్ ఇరుక్కుపోయింది.ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోగా పసరతిత్తి కింద సిపిటిలో రాయి ఉందని గుర్తించి ఈఆర్‌పి ద్వారా స్టంట్‌ను అమర్చారు. మూడు నెలల తర్వాత వాటిని తొలగించాల్సి ఉంది. రోగి నిర్లక్ష్యం వల్ల చికిత్స చేయించు కోలేదు. అప్పటి నుంచి విపరీతమైన కడుపు నొప్పి, కామెర్ల వ్యాధితో బాధ పడుతున్నాడు. ఎక్కడకు వెళ్లినా ప్రాణాపాయం ఉంది లక్షల్లో ఖర్చు అవుతుందని రోగిని భయపెట్టారు. దాంతో ఆ పేషంట్ గత బుధవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓ పి కి వచ్చారు. ఆ విభాగం హెచ్‌ఓడి డాక్టర్ కవిత, సహా ఆచార్యులు డాక్టర్ నాగూరు బాషా, పీజీ విద్యార్థి అనిల్ వైద్య పరీక్షలు చేశారు. సిపిటిలో రాయితో పాటు స్టంట్ ఉండటాన్ని గమనించి స్టంట్‌ను తొలగించి కొత్త స్టంట్ వెయ్యడంతో రోగి కడుపు నొప్పి బాధ నుంచి విముక్తి కలిగించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి గ్యాస్ట్రో ఎంట్రాలజీ బందానికి అభినందనలు తెలిపారు. ఇలాంటి వైద్యం జిజిహెచ్‌లో అంది స్తారని అనుకోలేదని బాధితుడు డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో మత్తు వైద్యులు పోలయ్య, ప్రవీణ్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

NARASARAROPET MUNICIPALITY, NARASARAOPET
'e' – Procurement – Tender Notice

Tender Notice No.415/2022/E1, Dt.18-03-2023

1	Total No of Works	2 No's. of works Nit.No.150A/2022-23, 151A/2022-23 – Short Tender – 1st call	2 No's. of works 148A/2022-23, 149A/2022-23 – 1st Call.
2	Total Estimate Value of Works	Rs.6,45,000/-	Rs.49,96,000/-
3	Bid document download starting date.	18-03-2023 11:00 PM	18-03-2023 11:00 PM
4	Bid document download end date.	26-03-2023 04:00 PM	03-04-2023 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	26-03-2023 05:00 PM	03-04-2023 05:00 PM
6	(Nit.No.148A/2022-23 – (DMFT Grant), 149A/2022-23, 150A/2022-23 and 150A/2022-23 – (Municipal General Funds)		

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner (FAC), NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

గ్రామ పంచాయతీ కార్యాలయము- బొమ్మువానిపాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 05/2023 తేది:- 19-03-2023

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, బొమ్మువానిపాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 25-03-2023 ఉదయం 11.00 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2023-2024 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2023-2024 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, బొమ్మువానిపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయము- హనుమాన్‌పాలెం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 01/2023 తేది:- 19-03-2023

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, హనుమాన్‌పాలెం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 24-03-2023 ఉదయం 11.00 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2023-2024 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2023-2024 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, హనుమాన్‌పాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయము- పెదపూడి

అమృతలూరు మండలం, బాపట్ల జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 05/2023 తేది:- 18-03-2023

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలము, పెదపూడిగ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తేల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 23-03-2023 మధ్యాహ్నం 3 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2023-2024 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2023-2024 సం., నకు చేతి పంపు సామాన్లు సరఫరా చేయుటకు	200-00
3	2023-2024 సం., నకు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00
4	2023-2024 సం., నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు	200-00
5	2023-2024 సం., నకు టెండరు పద్దతిపై స్వీపరుగా పని చేయుటకు 2 పోస్టులు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100-00
6	2023-2024 సం., నకు టెండరు పద్దతిపై ఎలక్ట్రీషియన్ గా పని చేయుటకు 1 పోస్ట్(01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100-00
7	2023-2024 సం., నకు టెండరు పద్దతిపై PWS పంపు ఆపరేటర్ గా పని చేయుటకు 1 పోస్ట్ (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100-00
8	SWPC షెడ్ కు అవసరమైన సామాన్లు సరఫరా చేయుటకు	100-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- శరణు వేణుగోపాలరావు
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, పెదపూడి

కాల్వలో మహిళ మృతదేహం

ప్రజాశక్తి - నకరికల్లు :గుర్తుతెలియన మహిళ మృతదేహాన్ని మండల కేంద్రానికి సమీపంలోని అడ్డరోడ్డు వద్ద సాగర్ పవర్‌ప్లాంట్ డ్రాప్ వద్ద గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో శనివారం పోలీసులు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీయించి శవపంచనామా నిర్వహించారు. అనంతరం నరసరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి 35 ఏళ్లు ఉంటాయని, వారం కిందటే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అనంతవరం

టెండరు ప్రకటన

తేది: 18-3-2023

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, అనంతవరం గ్రామ పంచాయితీకి 2023-24 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 28-03-2023వ తేదీ మధ్యాహ్నం గం|| 3-00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం|| 3-30 ని|| లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2023-24 సం||నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు	రూ.200-00
02.	2023-24 సం||నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2023-24 సం||నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2023-24 సం||నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00

స్థలం : గ్రామపంచాయతీ కార్యాలయం, అనంతవరం

(సం||) ఎం.శ్రీనివాసరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, అనంతవరం

లింకు డాక్యుమెంట్స్ పోయినవి

బక్కా కోటేశ్వరరావు S/o మోహన్‌రావు, నివాసం: ఇందిరా ప్రియదర్శిని కాలనీ, రావిపాడు గ్రామము, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నాకు చెందిన లింగంగుంట్ల గ్రామ బ్లాక్ నెం.15, రీ సర్వే నెం.101/2లోని 194.44 చ||గ||ల స్థలము మరియు బ్లాక్ నెం.15లోని 193.6 చ||గ||లకు సంబంధించిన లింకు డాక్యుమెంట్స్ నెం. 4140/2003, 4545/2022 తీసుకొని ది. 01-03-2023న లింగంగుంట్ల గ్రామమునకు వచ్చే సరికి బండికి తగిలించిన డాక్యుమెంట్స్ పెట్టిన కవర్ కనిపించలేదు. దారిమధ్యలో కవర్ పోయినది. అక్కడ వున్న వారిని అడిగిననూ వాటి ఆచూకీ తెలియలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ దిగువ చిరునామాకు తెలియపరచగలరు.

బక్కా కోటేశ్వరరావు, S/o మోహనరావు,
ఇందిరా ప్రియదర్శిని కాలనీ, రావిపాడు గ్రామము,
నరసరావుపేట మండలం, సెల్ : 98857 29018

గ్రామ పంచాయతీ కార్యాలయము- అన్నవరం

కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 02/2023 తేది:- 19-03-2023

గుంటూరుజిల్లా, కొల్లిపర మండలము, అన్నవరం గ్రామ పంచాయతీ లోని ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. 25-03-2023 ఉదయం 10.00 గంటలకు సీల్డు చేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలు దాఖల ధరావత్తులు చెల్లించి రశీదులను టెండర్లుకు జత చేయవలయును. ధరావత్తులు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని చేయు సమయములో సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2023-2024 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	200-00
2	2023-2024 సం.నకు చేతిపంపు మరియు PWS సామాన్లు సరఫరా చేయుటకు	200-00

గమనిక:- గ్రామ పంచాయతీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు CFMS ద్వారా మాత్రమే బిల్లులు చెల్లించబడును.

సం//- కె.శంకరయ్య,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, అన్నవరం

నివాళులర్పిస్తున్న ఆంజనేయులు నాయక్ తదితరులు

వెంకాయమ్మకు సిఐటియు నివాళి

ప్రజాశక్తి - కారంపూడి

మండల కేంద్రమైన కారంపూడి మేజర్ పంచాయతీలో సుదీర్ఘకాలం స్వీపర్‌గా పని చేసిన సిఐటియు నాయకులు పాల్వాయి వెంకాయమ్మ మృతి యూనియన్‌కు తీరని లోటని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. వెంకాయమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా ఆమె భౌతికకాయాన్ని సిఐటియు నాయకులు శనివారం సందర్శించి నివాళులర్పించారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ పంచాయతి కార్యాలయంలో 20 ఏళ్లపాటు వెంకాయమ్మ పని చేశారని, యూనియన్‌లో చురుకైన పాత్ర పోషించారని చెప్పారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి జాను, రైతు సంఘం నాయకులు ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు చెక్కు అందిస్తున్న విద్యార్థులు

విపత్తుల నిర్వహణ నిధికి విద్యార్థులు విరాళం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ప్రగతి హైస్కూల్ నేషనల్ గ్రీన్ కాప్స్ (ఎన్‌జిపి) విద్యార్థులు ఇటీవల చదువులో భాగంగా కొన్ని వస్తువులు తయారు చేశారు. వాటిని విక్రయించగా వచ్చిన రూ.28 వేలను జాతీయ విపత్తుల నిర్వహణ నిధికి విరాళంగా ఇచ్చారు. సత్తెనపల్లి తహశీల్దార్ నగేష్‌కు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో శనివారం అందించారు. చదువుకునే వయసులో ఉత్పాదక వ్యాపార రంగాల్లో ఆలోచనలు కలిగి ఉండటం మంచి లక్షణమని తహశీల్దార్ అభినందించారు.

గర్వం కాదు.. ఆత్మవిశ్వాసం ముఖ్యం

ప్రజాశక్తి - నూజెండ్ల

మండలంలోని ములకలూరు జెడ్‌పి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ కంచర్ల బాబు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సురాబత్తిన అజితావీరయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శ్రద్ధగా చదువుకోవాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నత స్థానాలకు ఎదిగి కుటుంబానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం శ్రీలతాదేవి మాట్లాడుతూ మంచి ఫలితాలు వచ్చినప్పుడు పొంగిపోయి గర్వానికి లోనుకావొద్దని, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని, జీవితంలో అదే ముఖ్యమని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూములు లాక్కున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పక తప్పదు..

- ఐక్య ఉద్యమ విజయాలకు చిలకలూరిపేట ప్రాంతం నిదర్శనం
- సముద్రయ్య సంస్మరణ సభలో మాజీ ఎంపీ పి.మధు

సంస్మరణ సభలో మాట్లాడుతున్న పి.మధు, గ్రామంలో ప్రదర్శనలో నాయకులు, స్థానికులు

ప్రజాశక్తి-నాదెండ్ల

పేదలు, దళితులు సాగు చేసుకుంటున్న భూములను కాజేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రాజ్యసభ మాజీ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు. జనం నోట్లో మట్టి కొడుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుగా ఓడిస్తారని అన్నారు. మండలంలోని గొరిజవోలులో భూపోరాట నాయకులు దావల సముద్రయ్య సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. సభకు జి.ప్రకాశం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ గ్రామంలో దళితులు సాగు చేసుకుంటున్న భూములను టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రెండూ కాజేయడానికి యత్నించాయని అన్నారు. అయితే అందుకు సముద్రయ్య ఎదురు నిలిచారని, సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమించడంతో ఆ భూములను కాపాడుకోగలిగామని గుర్తు చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వేలూరు, యడవల్లి, వంకాయలపాడు, నాదెండ్ల, తూబాడు, గొరిజవోలు, మల్లయ్యపాలెం తదితర గ్రామాల్లో సుమారు రెండువేల ఎకరాలు ఆక్రమణకు గురికాకుండా కాపాడుకున్నామన్నారు. ఐక్యంగా పోరాడితే ఫలితాలు వస్తాయనేదానికి ఈ ప్రాంతంలో ఉద్యమాలే నిదర్శనమని చెప్పారు. గొరిజవోలులో భూములకు పట్టాలు కోసం సముద్రయ్య ఎంతగానో పోరాడారని, ఆ పోరాటాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే యడవల్లి భూముల దళిత రైతులకు పట్టాలిస్తామని ప్రస్తుత మంత్రి విడదల రజిని ఎన్నికలప్పుడు ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చాక అదే భూములను కాజేశారని విమర్శించారు. మిర్చిపంటను పూర్తిగా నష్టపోయిన రైతులకు పరిహారం దక్కలేదని, పంటలకు మద్దతు ధరలేక, కార్మికులకు సరైన వేతనాలు అందక, కూలీలకు సరిగా పనుల్లేక ఇలా అన్ని రంగాల ప్రజలూ ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తొలుత సముద్రయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించి వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. సభలో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రోశయ్య, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, సిఐటియు నాయకులు పి.వెంకటేశ్వర్లు, విల్సన్ పాల్గొన్నారు.

కోనేటి బ్రహ్మయ్య స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోనేటి బ్రహ్మయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యడ్లపాడు

కమ్యూనిస్టు నాయకులు కోనేటి బ్రహ్మయ్య 71వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడులో సిపిఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. 3వ వార్డు, 10వ వార్డుల్లో సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కోనేటి బ్రహ్మయ్య స్మారక స్తూపం వరకూ ప్రదర్శన చేశారు. అనంతరం అక్కడ జెండాను ఎగరవేసి పూలమాలలు ఉంచి జోహార్లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పోపూరి సుబ్బారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అభ్యున్నతి కోసం బ్రహ్మయ్య చేసిన కృషి, పేదల కోసం పోరాడిన తీరును వివరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి దన్నుగా బ్రహ్మయ్య నిలిచారని, రైతులు, కూలీల సమస్యలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు, నాయకులు ఎన్.కాళిదాసు, కె.రోశయ్య, పి.సాంబశివరావు, సిహెచ్ గురుస్వామి, ఎ.సుబ్బారావు, జె.శంకరరావు, కె.కోటేశ్వరరావు, వై.పుల్లయ్య, సిహెచ్ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు ఎం.సీతారామయ్య పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి సిడిపిఒకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు, నాయకులు

రేపు చలో విజయవాడకు వెళ్తున్నాం

ఇన్‌ఛార్జి సిడిపిఒకు అంగన్వాడీల నోటీసు, వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం చలో విజయవాడకు తరలివెళ్తున్నట్లు అంగన్వాడీలు తెలిపారు. ఈ మేరకు నోటీసును సిఐటియు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ప్రాజెక్టు ఇన్‌ఛార్జి సిడిపిఒ జ్యోష్ణకు శనివారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక తెలంగాణలోకంటే మెరుగైన జీతాలు ఇస్తామనే హామీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ లీవులు, సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలన్నారు. కార్మికుల హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 1ని రద్దు చేయాలన్నారు. ఈ అంశాలపై నిర్వహించే చలో విజయవాడకు అంగన్వాడీలంతా పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో షేక్ హుస్సేన్, బి.అపర్ణ, వెంకటరమణ ఉన్నారు.

కూలిన చెట్లు.. కళ్లాల్లో రైతుల ఇక్కట్లు..

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అనేక చోట్ల చెట్లు విరిగి పడగా ఎడ్వర్ట్‌పేటలో ఓ ఇంటి పైకప్పు రేకులు దెబ్బతిన్నాయి. మరోవైపు వర్షం నేపథ్యంలో రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. వానతోపాటు గాలుల ధాటికి మొక్కజొన్న పైరు వాలిపోయింది. కళ్లాల్లోని మొక్కజొన్న, మిర్చి, శనగ పంటలు తడవకుండా కాపాడ్డానికి రైతులు పట్టాలతో కుస్తీ పడుతున్నారు.

ఎడ్వర్ట్‌పేటలో దెబ్బతిన్న ఇల్లు

5న ఢిల్లీలో కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయండి

మంగళగిరి ప్రచారంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

దుగ్గిరాలలో ప్రచారంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

మంగళగిరిలో అంగన్వాడీలతో మాట్లాడుతున్న వేముల దుర్గారావు

తాడేపల్లి మండలం చిర్రావూరు ప్రచారంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్, డి వెంకటరెడ్డి

మంగళగిరి మండలం ఎస్ఆర్ఎం వద్ద మాట్లాడుతున్న ఎం భాగ్యరాజు

ప్రజాశక్తి-మంగళగిరి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మంగళగిరి మెయిన్ బజార్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో ప్రజలపై అనేక భారాలు మోపారని విమర్శించారు. రైతాంగానికి నష్టం కలిగించే విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేసి వెనక్కి కొట్టడం జరిగిందని అన్నారు. అయినా మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా అమ్ముతున్నారని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలు కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది అని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి మంగళగిరి పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మోడీ తీసుకొచ్చిన అనేక సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాజధాని అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, ఈమని అప్పారావు, ఎం రవి, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎం బాలాజీ, ముఠా యూనియన్ నాయకులు టి రామారావు, టి వెంకటేశ్వర్లు, మర్రి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ జయప్రదం చేయాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు అన్నారు. మంగళగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు హేమలత, సరళ, కిరణ్మయి, విజయ్ కుమారీ, రుక్మిణి, తిరుపతమ్మ, భూలక్ష్మి, కనకవల్లి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్ :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలిసి కరపత్రాలు పంచుతూ, ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించారని అన్నారు. అదేవిధంగా విద్యుత్ చట్ట సవరణలు తీసుకువచ్చి, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు. పూనుకోవడం దుర్మార్గమన్నారు. . రైతాంగ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, చిర్రావూరు గ్రామ రైతు నాయకులు బొప్పన గోపాలరావు, పల్లపాటి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్ : చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఆర్ఎం కాలేజీ వద్ద ఆటో కార్మికులతో గ్రూప్ మీటింగ్, కరపత్రాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఉపాధి హామీ కూలీలకు వేతనం రూ. 600 తోపాటు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ జయప్రదం చేయాలని మండల కేంద్రం దుగ్గిరాలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం సెంట్రల్ వేర్ హౌస్ ముఠా కార్మికులు ,గ్రామపంచాయతీ కార్మికులు, చెన్నకేశవ నగర్ లోని ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి మాట్లాడడం జరిగింది .ఈ సందర్భంగా ఈమని అప్పారావు మాట్లాడుతూ దుగ్గిరాల గ్రామపంచాయతీలో కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదని అలాగే ప్రభుత్వం వైపు నుంచి వచ్చే ఏ సౌకర్యాలు అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు వల్లభనేని సాంబశివరావు, నాయకులు మల్లేశ్వరి, కుమారి, రాజమ్మ బాయ్, లక్ష్మి తిరుపతమ్మ, ముఠా కార్మికులు కే వెంకటేశ్వర్లు, నరసింహ సాంబ నాయక్ పాల్గొన్నారు.

పంట పొలాల్లో ప్రైవేటు సర్వేయర్ల కొలతలు

అడ్డుకున్న రైతులు - పోలీసుల అదుపులో నలుగురు సర్వేయర్లు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి రైతుల పంట పొలాల్లో ప్రైవేటు సర్వేయర్లు కొలతలు వేయడంతో శనివారం స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక అమరారెడ్డినగర్ సమీపంలో గత ప్రభుత్వం రిజర్వు జోన్‌గా ప్రకటించిన పొలాల్లో శనివారం ఇద్దరు ప్రైవేటు సర్వేయర్లతో పాటు మొత్తం నలుగురు వ్యక్తులు పొలాల్లోకి వచ్చి 288 సర్వే నెంబర్ భూమి కొలతకు వచ్చామని కొలతలకు దిగారు. అయితే వచ్చిన ప్రైవేటు సర్వేయర్లు తాడేపల్లికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యక్తి దొంతిరెడ్డి సాంబిరెడ్డికి చెందిన సర్వే నెంబర్ 282లోని కొలతలు వేస్తున్నారు. అక్కడ ఉన్న బౌండరీ రాయి కోసం వెతుకుతున్నారు. విషయం తెలుసుకున్న రైతులు దొంతిరెడ్డి సాంబిరెడ్డి, బండి సుధాకర్‌రెడ్డి, మేకా శ్రీధర్‌రెడ్డి, బుర్రముక్కు శివరామిరెడ్డి అక్కడకు చేరుకున్నారు. సర్వే

చేస్తున్న వారిని అడ్డుకున్నారు. మా పొలాల్లో సర్వే చేయడానికి మీరేవరని ప్రశ్నించారు. మొదట మేం గవర్నమెంటు సర్వేయర్లమని వచ్చిన వారు బుకాయించారు. రైతులు గట్టిగా నిలదీయడంతో తాము విజయవాడ నుంచి వచ్చిన ప్రైవేటు సర్వేయర్లమని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. దీంతో తాడేపల్లి పోలీస్‌స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. అక్రమంగా తమ పొలాల్లోకి చొరబడి సర్వే చేస్తున్న వ్యక్తులపై స్టేషన్‌లో దొంతిరెడి సాంబిరెడ్డి ఫిర్యాదు చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు విచారిస్తున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన సంఘటనపై పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

భూమి చరిత్ర ఇది..

శనివారం ప్రైవేటు సర్వేయర్లు కొలుస్తున్న భూమి గత ప్రభుత్వం యు1 రిజర్వు జోన్‌గా ప్రకటించింది. దీనిపై రైతులు పెద్దఎత్తున గతంలో ఆందోళన నిర్వహించారు. జోన్ ఎత్తివేయాలని బాధిత రైతులు తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు 146 రోజులు దీక్షలు చేశారు. ఎకరానికి భూమి విలువ మీద స్పెషల్ ఇన్‌పాక్ట్ షీల్డ్, భూమార్పిడి చేసినందుకు రెండు శాతం చెల్లిస్తే జోన్ ఎత్తివేస్తామని సిఆర్‌డిఏ అధికారులు హామీనిచ్చినట్లు రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ప్రాంతంలోనే మచిలీపట్నం ఎంపి బాలశౌరి కుమారుడు అరుణశౌరికి 1.20 ఎకరాలు ఉంది. ఆ భూమిలో నుంచి బయటకు రావడానికి గట్టు దారి తప్ప వేరే మార్గం లేదు. తన భూమి నుంచి రోడ్డుకు 30 అడుగుల దారి ఉందని అరుణశౌరి గతంలో నోటీసులు పంపించారు. ఎంపి తన పలుకుబడిని ఉపయోగించి రైతుల పొలాలగుండా 30 అడుగుల దారి కోసం (తన పొలం విలువ పెంచుకోవడం కోసం) ప్రయత్నిస్తున్నట్లు రైతులు అనుమానిస్తున్నారు. ప్రభుత్వ అధికారులను లోబరుచుకుని తమను ఇబ్బందులకు గురి చేస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. సహజంగా భూమి కొలతలకు వచ్చే సమయంలో పక్కనున్న రైతులను పిలిచి భాగస్వామ్యం చేయడం సహజంగా జరిగే ప్రక్రియ అని రైతులు చెబుతున్నారు. అలా చెప్పకుండా తమ భూముల్లో కొలతలు వేయడం పట్ల రైతులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

సెలవు రోజూ జిఎంసి క్యాష్ కౌంటర్లు

ప్రజాశక్తి-గుంటూరు :పన్ను చెల్లింపుదారులకు వీలుగా ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ జిఎంసి క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ కూడా ప్రకటించిందన్నారు. నగర ప్రజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితిని పొందాలన్నారు. నగరంలో నిర్మాణంలో ఉన్న భవన యజమానులకు ఖాళీ స్థల పన్నుపై వడ్డీ రాయితీ ప్రకటించడం సదవకాశమని, అలాగే నగరంలో ఖాళీ స్థల పన్ను విధించుకొని, ఇతర రాష్ట్రాలు, దేశాల్లో నివశించే యజమానులు కూడా వడ్డీ మినహాయింపు అవకాశాన్ని తెలియచేయాలన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్‌లోని 148 వార్డ్ సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు ఉదయం 8 నుండి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తాయన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి శంకర్

ఐఎఎల్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

భారత న్యాయవాదుల సంఘం(ఐఎఎల్) జిల్లా మహాసభ శనివారం స్థానిక అరండల్‌పేట, వైన్ డీలర్స్ కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ అధ్యఓతన జరిగింది. ఈ మహా సభకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి శంకర్ హాజరయ్యారు. నాల్గవ జిల్లా జడ్జి రాంగోపాల్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్, ముప్పాళ్ళ సుబ్బారావు, ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది నరసింహారావు సభకు హాజరై ప్రసంగించారు. శంకర్ మాట్లాడుతూ కొలీజియం వ్యవస్థ గురించి వివరించారు. జిల్లా జడ్జి బి.రామ్ గోపాల్ మాట్లాడుతూ మనిషి నైతికంగా దిగజారుడు గురించి, నేటి సమాజ పరిస్థితుల గురించి, న్యాయమూర్తులుగా ఎదగడంలో పాత్ర గురించి మాట్లాడారు. అనంతరం నూతన గుంటూరు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దాసరి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎస్ రామారావు, వెలుగురి రాధాకష్ణమూర్తి, కార్యదర్శులుగా పరుచూరి కుమారినంద, ఆర్.వెంకటేశ్వరరావు, ఎన్.వేణుగోపాల్, నాగాంజనేయులు తదితరులు ఎన్నికయ్యారు. ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శిగా సీనియర్ న్యాయవాది జై.నరసింహారావు కొనసాగుతారని తెలియజేశారు.

ఉద్దండరాయునిపాలెంలో నినాదాలు చేస్తున్న రైతులు

1187వ రోజుకు రాజధాని దీక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు :రాజధాని గ్రామాల్లోని అసైన్డ్ రైతులైన దళితులు, ఇతర పేద వర్గాలకు ప్రభుత్వం కౌలు చెల్లించక పోవడం దారుణమని అసైన్డ్ రైతులు మండిపడ్డారు. ఉద్దండరాయునిపాలెం రైతు శిబిరంలో అసైన్డ్ రైతులు ప్రభుత్వం వెంటనే కౌలు చెల్లించాలని నినాదాలు చేశారు. అసైన్డ్ రైతు పులి చిన్నా మాట్లాడుతూ విచారణ పేరుతో ఇంకా ఎంత కాలం దళితులకు కౌలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ తాము చేస్తున్న దీక్షలు శనివారంతో 1187 వా రోజుకు చేరాయని రైతులు చెప్పారు. వెలగపూడి, వెంకటపాలెం, మందడం, నెక్కల్లు,తుళ్లూరు తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపై ప్రభలు కట్టుకొని తలకు ఆకుపచ్చని కండువాతో జై అమరావతి అంటూ రైతులు,మహిళలు అనంతవరం దేవస్థానంలో పూజలు చేశారు.

పారిశుధ్య నిర్వహణలో ప్రతిభావంతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - వినుకొండ

పర్యావరణ దినోత్సవంలో భాగంగా పారిశుధ్యం, ఘన వర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుంచి ఉమెన్ ఐకాన్ లీడింగ్ సచ్చత-2023 అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగు దొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకతుల తయారీ, తడిచెత్త వినియోగం వంటి విభాగాల కింద కృషి చేస్తున్న మహిళలు దీనికి అర్హులని చెప్పారు. ఆసక్తికలిగినవారు 22వ తేదీలోగా వినుకొండ మున్సిపల్ కార్యాలయం నందు ధరఖాస్తులను అందించాలని కోరారు. ఎంపికైన వారికి జూన్-5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాల్లో అవార్డులు ప్రదానం చేస్తారని తెలిపారు.

ఊర చెరువుకు 24న వేలం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని చాగంటివారిపాలెంలోని ఊర చెరువులో చేపలు పెంచి పట్టుకునేందుకు 2022-23కిగాను వేలం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పీలా గాయత్రి లక్ష్మణ్ శనివారం తెలిపారు. ఈ నెల 24వ తేదీన చాగంటివారిపాలెం నూతన సచివాలయం వద్ద మధ్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహిస్తామని, పాల్గొనదలచిన వారు ఈ నెల 23 వతేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నూతన సచివాలయం వద్ద రూ.25 వేల ధరావతు చెల్లించాలని సూచించారు.

ఏకకాలంలో నీటి సరఫరాకు పనులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని అన్ని వార్డులకు ఒకేసారి నీటి సరఫరా కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని, వేసవిలో ప్రజలకు నీటి ఇక్కట్లు ఉండబోమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కె రఫాని చెప్పారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 9వ వార్డు లెక్చరర్స్ కాలనీ మొదటి లైనులో పైప్‌లైన్ల ఇంటర్ కనెక్షన్స్ పనులు చేయిస్తామని చెప్పారు. 10వ వార్డులో 3 మెటల్ రోడ్లు, ఒక కీ వాల్‌ను ఏర్పాటు చేయనున్నామని, ఇందుకు ఎఎంజి సంస్థ రూ.12.50 లక్షలు సాయం అందించిందని తెలిపారు. ఇదిలా ఉండగా పనులకు వైసిపి నాయకులు వి.గోపి, మార్కెట్ యార్డు చైర్మన్ టి.రాజేంద్రప్రసాద్, సొసైటీ చైర్మన్ టి.బ్రహ్మస్వాములు, నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు.

300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల కేంద్రమైన బెల్లంకొండ జెడ్‌పి పాఠశాలలో కాటూరి మెడికల్ కాలేజీ, మాంగులూరి ఫౌండేషన్ సహకారంతో సర్పంచ్ గడ్డిపతి జ్యోతి సముద్రం, మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. 300 మందికి పరీక్షలు నిర్వహించి ఎన్‌టిఆర్ ట్రస్ట్ (హైదరాబాద్) సహకారంతో మందులు అందించారు. కార్యక్రమంలో సముద్రం, సయ్యద్ జానీ, పిచ్చయ్య, జబ్బారు, కె.ఇబ్రహీం నాయుడు, పి.హసన్, ఎస్.రాజేష్ పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

బల్లకట్లను ఎలా నిర్వహిస్తున్నారో వెళ్లి చూడండి

- సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశం
- ఈసారి కలెక్టరేట్ నుండే వేలం వేయాలని సూచన
- ఈనాం భూములపై రైతులు, అధికారులతో సమావేశం

ప్రజాశక్తి - నరసరావుపేట

కృష్ణా నది పరివాహక ప్రాంత మండలాల్లోని బల్లకట్టులను తహశీల్దార్, ఎంపిడిఒ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, వాటి సామర్థ్యాలపై సమగ్రంగా విచారణ చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు అచ్చంపేట, మాచవరం మండలాల అధికారులతో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శనివారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని బలకట్లు ఉన్నాయి? ఏయే ప్రాంతంలో ఉన్నాయి? వాటి సామర్థ్యం ఎంత? వాటి నిర్వహణ తీరు ఎలా ఉంది? తదితర వివరాలు అడిగారు. బల్లకట్టు మీద ఎంతమంది ప్రయాణిస్తుంటారు? బల్లకట్టు నిర్వాహకులు సరైన రక్షణ ఏర్పాటు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం పోర్ట్ నుండి అనుభవజ్ఞులు పిలిపించి వారితోనూ చర్చించాలని, బల్లకట్టులను ఇంకా పకడ్బందీగా నిర్వహించేలా చూడాల్సి ఉందని చెప్పారు. బల్లకట్టు నిర్వహణ వేలాన్ని కలెక్టర్ కార్యాలయం నుండే నిర్వహించేలా చూడాలన్నారు. సమీక్షలో జెసి ఎ.శ్యాంప్రసాద్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి మోహనరావు, తహశీల్దార్లు పద్మావతి, ప్రసాద్ పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి శ్యాంప్రసాద్

400 ఎకరాల ఈనాం భూములపై సమావేశం

యడ్లపాడు మండలం చెంగిస్ ఖాన్‌పేట వెన్నముద్దల వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించి సుమారు 400 ఎకరాల ఇనాం భూములను 600 నుంచి 700 మంది రైతులు 1961 సంవత్సరం నుంచి వారి పేరుతో అనుభవిస్తూ 2016 నుండి ఆ భూములను తిరిగి దేవాలయ భూములుగా గుర్తించడంపై రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై దేవాదాయ శాఖాధికారులు, రైతులతో కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. ఇరు పక్షాల అభిప్రాయాలు విన్నారు. వీటిపై నివేదికలు ఇస్తే వాటిని దేవాదాయ శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించి రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు. సమావేశంలో జెసి ఎ.శ్యాంప్రసాద్, డిఆర్ఒ వినాయకం, యడ్లపాడు తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఆర్డీవో కార్యాలయ ఏవో చంద్రారెడ్డి, ఆలయ ఈవో, రైతులు పాల్గొన్నారు.

మిర్చి పంటను ఇలా కాపాడుకోండి..

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అకాల వర్షాల నేపథ్యంలో పంటను కాపాడుకోవడానికి మిర్చి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిడుగురాళ్ల ఉద్యాన శాఖాధికారి పి.శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు. కళ్లాల్లోని కాయలు తడవకుండా టార్ఫాలిన్ పట్టాలతో కప్పి జాగ్రత్త చేసుకోవాలని, అధిక తేమ వల్ల మొక్కలకు ఉన్న కాయలకు కాయ కుళ్లు రావడానికి అవకాశం ఉన్న దృష్ట్యా ముందు జాగ్రత్తగా మాంకోజెబ్ (లీటరుకి 2.5 గ్రాములు) లేదా క్లోరోథలోనీల్ (లీటరుకి 2 గ్రాములు) లేదా థయోఫినైట్ మిథైల్ (లీటరుకి 2 గ్రాములు) పిచికారి చేయాలని సూచించారు. తెగులు ఉధృతి నివారణకు డైఫిన్ కొనాజోల్ 0.5 మిల్లీ లీటర్లు లేదా ప్రొపికొనాజోల్ 1 మిల్లీ లీటర్లు పిచికారి చేసిన తరువాత కాబ్రియోటాప్ లీటరుకు 3 గ్రాములు లేదా అజాక్సిస్ట్రోబిన్ 1 మిల్లీ లీటర్లు చొప్పున పిచికారి చేయాలని వివరించారు. సూక్ష్మపోష మిశ్రమం (ఎగ్రో మిన్ మాక్స్) లీటరుకు 2.5 గ్రాములు చొప్పున, స్థూల పోషక మిశ్రమము (13-0-45) లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున పంటపై పిచికారి చేయాలన్నారు. వర్షాలు ఆగిన తరువాత కోత కోసి ఎండబెట్టేటప్పుడు కాయ కుళ్లు ఆశించిన కాయలను వేరు చేసి విడివిడిగా ఎండబెట్టు కోవాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి పి.శ్రీనివాసమూర్తి

పశుపోషణతో కుటుంబ ఆర్థిక వృద్ధి

ప్రజాశక్తి-ఈపూరు

కుటుంబ ఆర్థిక అభివృద్ధికి పశుపోషణ దోహదం చేస్తుందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి.శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని కూచినపల్లిలో పశువిజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా శనివారం పశు పోషకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషణ ఆర్థిక చేయూతనిస్తుందని, పశువుల పెంపకంలో జాగ్రత్తలు పాటిస్తే పాల ఉత్పత్తి పెరిగి ఆదాయాలు పొందవచ్చని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వారికి వివరించారు. పశువుల్లో తిరగ పొర్లటం, ఇతర ఆరోగ్య సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

ధరలు పెరిగి జనజీవనం అస్తవ్యస్తం : టిడిపి

ప్రజాశక్తి-ఈపూరు

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారిందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని గోపువారిపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శనివారం నిర్వహించగా జీవీ పాల్గొన్నారు. గ్రామంలో టిడిపి హయాంలోనే కాలనీలలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించారని, వైసిపి నాలుగేళ్ల పాలనలో తట్ట మట్టి కూడా పోయలేదని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు టి.బాలయ్య, నాయకులు ఆర్.జగ్గారావు, జి.వెంకయ్య, జి.వీరాంజనేయులు, ఎన్.కిషోర్, పి.కోటయ్య పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

'ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ'

ప్రజాశక్తి - నాదెండ్ల

నియంతృత్వ విధానాలు అనుసరిస్తున్న ప్రధాని మోడీని ఢీకొట్టగల సత్తా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీకే ఉందని కాంగ్రెస్ పార్టీద రాష్ట్ర అధికార ప్రతినిధి, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ అన్నారు. మండలం కాంగ్రెస్ సమావేశంలో చందవరంలో జిల్లా ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ మోడీ తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కుల, మత చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. హక్కులను అణచివేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమవేశంలో నాయకులు యు.అనిల్‌కుమార్, బి.రామకోటేశ్వరరావు, అమర్నాథ్, సుబ్బారావు ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవగాహన లేకుండా జీవో 34 జారీ : కాంగ్రెస్

మాట్లాడుతున్న డాక్టర్ వై.రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

పన్నులు చెల్లించేవారి గురించి స్పష్టత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో 34ను తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పన్ను చెల్లింపుదారుల సంఘ నాయకులు డాక్టరు వై.రామచంద్రారెడ్డి విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ ప్రభుత్వం జీవోనిచ్చిందని, అయితే ఇప్పటికే వడ్డీతో సహ చెల్లించిన వారిని గౌరవిస్తూ వారి వడ్డీని తదుపరి పన్నులో మినహాయింపు ఇస్తామనే విషయాన్ని చెప్పలేదని అన్నారు. గత ప్రభుత్వం ఇదే తరహాలో 2019లో జిఓ ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వ జిఓలో పెండింగ్ బకాయిల వారికి రాయితీ ఇస్తూనే అప్పటికే చెల్లించిన వారి వడ్డీ మొత్తాన్ని తదుపరి పన్నులో సర్దుబాటు చేస్తూ జిఓలో స్పష్టత ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరో జీవోనిచ్చి తన తప్పును సరిదిద్దుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు జివి సత్యనారాయణ, జి.పుల్లారెడ్డి, టి.శ్రీనివాసరెడ్డి, వి.నాగరాజు పాల్గొన్నారు.

జీతాలివ్వకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయి?

6వ రోజుకు చేరిన ఆకలి పోరు దీక్ష

ప్రజాశక్తి-ఫిరంగిపురం

ఎపి గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో 'ఆకలి పోరు' నిరసన కార్యక్రమం శనివారంతో 6వ రోజుకు చేరింది. ఫిరంగిపురం మండలంలో గ్రామపంచాయతీ కార్మి కులకు 3 నుంచి 8 నెలలు బకాయి ఉన్న జీతాలు వెం టనే చెల్లించాలని, ప్రతి నెల జీతాలు ఇవ్వాలని, టెండర్ విధానం రద్దు చేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, గ్రీన్ అంబాసిడర్లకు ప్రభుత్వమే పదివేల రూపాయలు జీతం ఇవ్వాలని మొదలైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మండల కేంద్రంలో జరుగుతున్న ఈ నిరసనలో రాజధాని ప్రాంత ప్రారిశుద్ధ్య కార్మికుల సంఘం సిఐ టియు గౌరవాధ్యక్షులు ఎం.రవి పాల్గొని మాట్లాడారు. పోరాట శిబిరంలో ఎం.రవి పాల్గొని గ్రామ పం చాయతి కార్మి కుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలంలోని 150 మంది కార్మికుల్లో 100 మంది పదివేల లోపు జీతం తీసుకుంటు న్నారని వీరికి కూడా 3 నుండి 8 నెలల పాటు జీతాలు బకాయి ఉన్నాయని, ఇలా అయితే గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. గ్రీన్ అంబాసిడర్లకు ఇప్పటి వరకు జీతాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని గ్రామపంచాయతీలే వీరికి జీతాలు చెల్లించాలంటే గ్రామ పంచాయతీలు వీరి జీతాలు భరించే పరిస్థితి లేదని అన్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వమే పదివేలకు తక్కువ లేకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ, సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు,సిఐటియు మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్ వలి మాట్లాడుతూ గ్రామ ప్రజానీకానికి ఎంతో ముఖ్య మైన సేవలందిస్తున్న పంచాయతి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని గత్యంతరం లేక కార్మికులు పోరాటానికి దిగారని అన్నారు. దీక్షలో గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సిహెచ్ రామారావు, నాయకులు పాల్గొన్నారు. ఫిరంగిపురం పంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్షులు ఎన్.శ్రావణ్ కుమార్, కె.వెంకయ్య, ఎన్.ఏసుదాసు, పిల్లిమినకారావు, సిహెచ్ మోషే, బి. మస్తానయ్య, డి.శ్రీనివాసరావు, కె.కాంతమ్మ, పి.మార్తమ్మ, డి. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు పి రజిని, నందీశ్వరి తమ సంఘీభావం తెలిపారు.

ఆకలి పోరు దీక్షలో మాట్లాడుతున్న రాజధాని పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి

కుక్కల దాడిలో గాయపడుతున్న పశువులు

ఆందోళన చెందుతున్న పాడి రైతులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

దాడిలో గాయపడ్డ దూడలు

పెదనందిపాడు మండలం ఒకటవ వార్డులో నివాసం ఉంటున్న నెప్పులి వెంకటేశ్వర్లు కు చెందిన రెండు గేదె దూడలు శనివారం తెల్ల వారుజామున కుక్కల దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడ్డాయి. గతంలోనూ పెదనందిపాడు లో ఎర్రం శివయ్య ,లావు వెంకటేశ్వర్లు, లావు భద్రయ్యలకు చెందిన దూడలు కుక్కల దాడిలో మృతి చెందాయి. చిన్నపిల్లలు, వృద్ధులపై కూడా కుక్కలు దాడి చేసి గాయపరిచిన ఘటనలు గతంలో చాలాసార్లు జరి గింది. పంచాయతి సిబ్బంది వెంటనే స్పందించి కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పేదలకు 'సెయింట్ ఆన్స్' సాయం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : పేదలను ఆదుకునేందుకు సెయింట్ ఆన్స స్కూల్ యాజ మాన్యం, విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉదారస్వభావంతో ఫన్-ఫేర్ కార్యక్రమం ద్వారా వచ్చిన ఆదాయంతో పేదలకు జీవ నోపాధిని కల్పించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని రెవ రెండ్ పాస్టర్ అలెక్స్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స స్కూల్లో శనివారం పేదలకు కుట్టుమిషన్లు -10, తోపుడు బండ్లు -2, నిత్యావసర సరుకులు విద్యార్థిని విద్యార్థుల ద్వారా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి రెవరెండ్ పాస్టర్ అలెక్స్, పాఠశాల ప్రినిపల్ రెవరెండ్ సిస్టర్ లాలీ పాల్ మాట్లాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ రోజ్ పాల్, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రీటా పాల్గొన్నారు.

గాయకుడు లక్ష్మీనరసింహారావు కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్: మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలో జరుగుతున్న ఎన్టీఆర్ శక పురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శని, ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వం ఆయన నటించిన సినిమాలపై చర్చా కార్యక్రమం శనివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు, గాయకుడు వేమవరపు లక్ష్మీ నరసింహారావు ను శత జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలని ఎపి అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ధనలక్ష్మి, విజయ కుమారిలు పిలుపు నిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిరంగిపురం ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 'చలో విజయవాడ'కు హాజరు అవుతామని తెలియజేస్తూ ఫిరంగిపురం ప్రాజెక్టు సిడిపిఒకు యూనియన్ నాయకత్వం శనివారం వినతిపత్రం అందజేసింది. ఫిరంగిపురం మండల కేంద్రంలో డిమాండ్లతో కూడిన వాల్ పోస్టర్‌ను నాయకులు పి రజిని, నందిని ఆవిష్కరించారు.

ఫిరంగిపురంలో 'చలో విజయవాడ 'వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు రజిని, నందిని

పెదనందిపాడులో 'చలో విజయవాడ' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

పెదనందిపాడులో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో 'చలో విజయవాడ' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరరావు మాట్లాడుతూ పేద గర్భిణిలకు, బాలింతలకు, పిల్లలకు ఎన్నో సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనాలు అందించకపోవడం సమంజసం కాదన్నారు. చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రమణ, సిహెచ్ యానాదులు, డి.శ్రీను, క్కె వెంకట శివరావు, షేక్ మహబూబ్ సుభాని, కాకుమాను చెన్నయ్య పాల్గొన్నారు.

బ్లడ్ కేన్సర్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

భారతదేశంలో ప్రతి ఐదు నిముషాలకు ఒక వ్యక్తి బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్నాడని కెఎల్ యు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చక్రవర్తి అన్నారు. శనివారం వర్సిటీలోని పీకాక్ హాల్‌లో నిర్వహించిన బ్లడ్ కేన్సర్‌పై అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని ఆయన మాట్లాడారు. కెఎల్ యులోని సాక్ ఆధ్వర్యంలో ఫార్మసీ విభాగం, డికెఎంఎస్.బిఎంఎస్.టి పౌండేషన్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 'మేము బ్లడ్ కేన్సర్‌ని తొలగిస్తాం' అనే నినాదంతో విద్యార్థులకు బ్లడ్ డిజార్డర్స్ , లైఫ్‌సేవర్స్ అవసరాలు అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. రిక్రూట్ మెంట్ డోనర్ డిప్యూటీ మేనేజర్ ప్రజీత్ సుధాకర్, అసోసియేట్, డోనర్ రిక్రూటమెంట్ అషిత స్టెఫీ జె, కతిక ఆర్ ముఖ్య అతిథులుగా హాజరై రక్త క్యాన్సర్, రక్త రుగ్మతలపైఅవగాహన కల్పించారు. కేన్సర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన సమయంలో రక్తం ఇచ్చేందుకు పలువురు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు కెఎల్ యు ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ డా. చక్రవర్తి తెలిపారు.

కేన్సర్ రోగులకు రక్తమిచ్చేందుకు పేర్లు నమోదు చేసుకుంటున్న కెఎల్ యు విద్యార్థులు

కాలేయ సమస్యలు ప్రాణాంతకం

శరీరంలో ముఖ్యమైన అవయవం కాలేయంను కాపాడుకోవాలని కెఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు అన్నారు. శనివారం వడ్డేశ్వరంలోని కెఎల్ వర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన బిలీఫ్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కాలేయ పరీక్షా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాలేయ సమస్యలు ప్రాణాంతకమని, మాంసాహారం అధికంగా తీసుకోవడం, మద్యపానం, ధూమపానం వంటి అలవాటతో కాలేయం దెబ్బ తింటుందన్నారు. ఉచితంగా కాలేయానికి స్కానింగ్ చేసి, బిలీఫ్ హాస్పటల్ వైద్యులు సూచనలు సలహాలు అందజేసినట్లు విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, డాక్టర్ కె.ఆర్. ఎస్ ప్రసాద్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ శిబిరంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, భవ నిర్మాణ కార్మికులు వైద్యసేవలు పొందినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

సిఐటియు నాయకులు రామారావుకు మాతృవియోగం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటి ఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామానికి చెందిన సిఐటియు నాయకులు గంజి రామారావు మాతృమూర్తి గంజి యశోదమ్మ (94) శనివారం ఉదయం వృద్ధాప్యంతో మృతి చెందింది. ఆమె మృతి వార్త తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి యశోదమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. యశోదమ్మ కుమారుడైన గంజి రామారావు గతంలో కొంతకాలం గుండిమెడ గ్రామానికి సిపిఎం కార్యదర్శిగా పనిచేశారు. యశోదమ్మకు నివాళులర్పించిన వారిలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, బత్తుల సంసోను తదితరులు వున్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో శనివారం ప్రకృతి వ్యవసాయం, యాజ మాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం జరిగింది. పంటల సస్యరక్షణ, కషాయాలు ఏ విధంగా ఉపయోగించాలి అనే విషయాన్ని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి చిన్న రాములు కుంచనపల్లిని సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు, నిరుపేదల వ్యూహం అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం పొలాలను, కౌలు రైతు కార్డులు, పాస్ బుక్స్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అడిషనల్ డిపిఎం, జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ జాన కమ్మ, డివిజన్ ఎన్ఎఫ్ఏ వెంకటరమణ, ఎంప్టీ భీష్మా ప్రతాప్, ఎపి సిఎంఎఫ్ శ్రీదేవి, రాహేల్ రావు, ఐసిఆర్‌పిఎఫ్ రైతులు పాల్గొన్నారు.

అదానీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రధానమంత్రి మోడీతో పెనవేసుకుని అర్థిక నేరాలకు పాల్పడిన ఆదానీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎస్‌కె సలీం డిమాండ్ చేశారు. శనివారం ఉండవల్లి సెంటర్‌లోని ఎస్‌బిఐ ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ప్రజలు దాచుకున్న సొమ్మును బ్యాంకులు, ఎల్ఐసి లాంటి సంస్థల నుంచి ఆదానీ దోచుకున్న సొమ్మును తిరిగి చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆదానీ కుంభకోణాలన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం ప్రజల సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. ప్రజలపై పెనుభారాలు మోపుతున్న మోడీని ప్రజాక్షేత్రంలో నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో డి.సామ్యేల్, కృష్ణచౌదరి, డి.సాంబశివరావు, రాఘవరావు, పి.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా కాలేజి అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో కెమిస్ట్రీ విభాగంలో అతిథి అధ్యాపకురాలిగా పనిచేస్తున్న బి.సుచరితకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రదానం చేసింది. 'డెవలప్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ న్యూ యనలిటికల్ మెథడ్స్ ఆఫ్ ఎస్టిమేషన్ ఆఫ్ సెలక్టెడ్ డ్రగ్స్ ఇన్ ఫార్మాసూటికల్ ఫార్ములేషన్స్ బై యూజింగ్ ఆర్‌పి హెచ్‌పిఎల్‌సి టెక్నిక్' అంశంపై ఆమె పరిశోధన చేశారు. పలకలూరు విజ్ఞాన్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ వి.అనూరాధ గైడ్‌గా, డాక్టర్ పి.కిరణ్మయి సహకారంతో అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామజ్యోత్స్నకుమారి, అధ్యాపకులు సుచరితను అభినందించారు.

ఒత్తిడిలేని విద్య అందించాలి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

పోటీ ప్రపంచంలో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, వారికి ఒత్తిడి లేని విద్యను అందించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. శనివారం స్థానిక విజ్ఞాన మందిరంలో హిడెన్‌స్టార్ పాఠశాల వార్షికోవత్సం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జ్యోతి, డైరెక్టర్ శ్యామల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 2022-23 విద్యా సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందచేశారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని, ఆడుతూ పాడుతూ చదివే రోజులు రావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో అకడమిక్ ఫెసిలిటేటర్ హేమలత సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్ జ్ఞానదివ్యను అభినందించిన తులసి ధర్మచరణ్

ప్రజాశక్తి-గుంటూరు

జ్ఞానదివ్యను అభినందిస్తున్న తులసి ధర్మచరణ్

తెనాలి మండలం, కఠేవరం గ్రామానికి చెందిన పవర్‌లిఫ్టర్ నాగం జ్ఞానదివ్యను వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ శనివారం దుశ్వాలువాతో సత్కరించి అభినందించారు. 2022 ఆగస్టు, సెప్టెంబర్‌లో టర్కీలో జరిగిన వరల్డ్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో భారత దేశం తరపున కాంస్యపతకం, నవంబర్, డిసెంబర్ న్యూజిల్యాండ్‌లో జరిగిన కామన్‌వెల్త్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ షిప్ లో మూడు గోల్డ్, ఒక వెండి పతకాలను సాధించిన సందర్భంగా తులసీ ధర్మచరణ్ జ్ఞానదివ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా చెందిన ఆడబిడ్డ నేడు ఈ ఘనత సాధించటం ఎంతో గర్వకారణమని, ఇలాంటి వారిని ప్రోత్సహించటం మన బాధ్యతని పేర్కొన్నారు. ఈ ఏడాది మే 1 నుండి 6 వరకూ జరిగే ఆసియా ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కిలోల సబ్ జూనియర్ విభాగంలో పాల్గొనబోతున్న జ్ఞానదివ్యకు అమె అవసరాల నిమిత్తం రూ.30వేలు అందజేశారు. కార్యక్రమంలో జ్ఞానదివ్య తండ్రి నాగం వెంకటేశ్వరరావు, నాగం పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని ధర్నాలో మాట్లాడుతున్న ఎన్ శివాజి

సమస్యలను పరిష్కరించాలని పంచాయతి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మంగళగిరి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం పెదకాకాని మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దివి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతినెల జీతాలు చెల్లించాలని టెండర్లు ప్రతిపాదనలు పంపించి ఆర్డర్ కాపీని వెంటనే అన్ని పంచాయతీలకు పంపించాలని కనీస వేతనం ఇవ్వాలని వేతనంతో కూడిన వారంతపు సెలవులు ఇవ్వాలని కోరారు. క్యాజువల్లలీవులు పండగ సెలవులు యూనిఫామ్ గుర్తింపు కార్డులు, సబ్బులు నూనె మాస్కులు గ్లౌజులు ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పాలపర్తి ఆదిలక్ష్మి, తోట పాలెం సాంబయ్య, తేజ, కొమ్మరగిరి సుబ్బారావు, కగ్గా పెద్ద వెంకయ్య, కటారి వీరయ్య, కే సంతోషి, కే రాజకుమారి, వి శోభ, డి కోటేశ్వరమ్మ, కోటిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన నాయకులుగా ఎదగాలి

వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇన్నోవేటర్ సుధాన్షు మణి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సుదాన్షు మణి

విద్యార్థులు నాయకులుగా ఎదిగే క్రమంలో సానుభూతితో పాటు నిబద్ధత కలిగి ఉండాలని వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఇన్నోవేటర్ సుధాన్షుమణి అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో రెండ్రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి విజ్ఞాన్స్ సజనాంకుర-2కే23 శనివారం అట్టహాసంగా ముగిసింది. సుధాన్షుమణి మాట్లాడుతూ జీవితంలో అభ్యసన నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విజయవంతం కావడంలో తనతో పాటు తెరవెనుక ఎంతోమంది కృషి చేశారన్నారు. ఓటములను ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే విజయాల దరిచేరగలమని తెలియజేసారు. విద్యార్థులందరూ మీ దగ్గరున్న ఆలోచనలను సరైన దిశలో ఆచరణ పెడితే విజయం మీ సొంతమవుతుందన్నారు. విద్యార్థులు చేసే ఏ పనైనా గర్వంగా, సొంతంగా చేయడానికే ప్రయత్నించాలన్నారు. మీ కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయని న్యూఢిల్లీలోని బోట్‌ల్యాబ్ డైనమిక్స్ ఎండీ డాక్టర్ సరిత అహల్వాత్ అన్నారు. ఇది సాధించలేనేమో అనే భయం, సందేహాలకు జీవితంలో తావివ్వొద్దని విద్యార్థులకు సూచించారు. డబ్బుతో సాధించలేనివి ఎన్నో ప్రేమ, మన్నింపు, ధైర్యంతో సాధించవచ్చని అన్నారు. నూకాన్ ఏరోస్పేస్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ కే సింగ్, విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రసంగించారు.అనంతరం సజనాంకుర విజేతలకు రూ.9 లక్షల విలువైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, లారా ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో గిన్నిస్ రికార్డ్ అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

గిన్నిస్ రికార్డు ధ్రువపత్రాన్ని లావు రత్తయ్య తదితరులకు అందచేస్తున్న స్వప్నిల్ డంగారికర్

చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, సీపీవోఐల (కలెక్టివ్ పవర్ ఆఫ్ వన్ ఇంటర్నేషనల్, యూఎస్ఎ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన లార్జెస్ట్ సెర్వికల్ (గర్భాశయ) క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌కు గిన్నిస్ వరల్డ్స్ రికార్డ్ లభించింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్స్ రికార్డ్ తరుపున జడ్జిగా హాజరైన స్వప్నిల్ డంగారికర్ మాట్లాడుతూ దాదాపు 3465 మందికి పైగా మహిళలకు ఒకేసారి సెర్వికల్ క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం వలన గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైందని పేర్కొన్నారు. ఇదివరకు ఉన్న 1919 మహిళలకు అవగాహన కల్పించిన రికార్డును నేటితో బద్ధలు అయ్యిందని వెల్లడించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డైరక్టర్ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, యూఎస్ఏ-టెక్సాస్‌లోని సీపీవోఐ ఫౌండర్, సీఈవో డాక్టర్ సత్య ఎస్.కలంగి, బోర్డ్ మెంబర్ డాక్టర్ డేల్ క్లైమీ, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. స్వప్నిల్ డంగారికర్ గిన్నిస్ వరల్డ్స్ రికార్డుకు సంబంధించిన ధవపత్రాన్ని డాక్టర్ లావు రత్తయ్య, డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, డాక్టర్ సత్య ఎస్.కలంగికి అందచేశారు.

సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థినులు

ఘనంగా జెకెసి కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు :

జెకెసి కాలేజి 55వ వార్షికోత్సవం శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. విద్యార్థులు కళాశాలలో కల్పిస్తున్న ఆధునిక వసతుల్ని ఉపయోగించుకొని తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఏపీ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని, అత్యున్నత శిఖరాలు అధిరోహించటానికి ఈ సమయంలో సరియైన అవగాహనతో రాణిస్తూ విద్యను ఆయుధంగా మలుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేశారు. కార్యక్రమంలో కాలేజి సెక్రెటరీ, కరస్పాండెంట్ జె.మురళిమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు, పీజీ కోర్సుల డైరెక్టర్ యస్ఆర్‌కె.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పి.గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పూర్వ విద్యార్థుల సహకారంతో ఆధునిక క్యాంటీన్ ప్రారంభం..

జెకెసి కాలేజి పూర్వ విద్యార్థుల సెక్రెటరీ చుక్కపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాలేజి ప్రాంగణంలో ఆధునిక క్యాంటీన్‌ని శనివారం జెకెసి కాలేజి పూర్వ విద్యార్థి, ప్రముఖ బిల్డర్ పులివర్తి శేషగిరిరావు ప్రారంభించారు. ఆధునిక కిచెన్‌ను నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కౌంటర్ హాల్‌ను జెకెసి పూర్వ విద్యార్థి భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కపల్లి రమేష్ మాట్లాడుతూ జెకెసిలో చదువుకొని, విదేశాలలో మంచి స్థానాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సహకారంతో సుమారు రూ.40 లక్షల వ్యయంతో ఆధునిక క్యాంటిన్ నిర్మించి, విద్యార్థులకు కోసం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ జాగర్లమూడి మురళీమోహన్, పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ ప్రెసిడెంట్ డాక్టర్ మాదాల వాసు, ప్రెసిడెంట్ కోటిరావు, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

హైకోర్టులో రెవెన్యూ శాఖ ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రతి వాదులుగా ధాఖలైన వివిధ రిట్ పిటిషన్లలో ఉన్నత న్యాయ స్థానము జారీ చేసిన ఉత్తర్వుల అమలుపై జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఆఫీసు కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు, తెనాలి డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, గుంటూరు డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, గుంటూరు జిల్లాలోని 18 మండలాల తహశీల్దార్ కార్యాల యాల డిప్యూటీ తహసిల్దార్లుతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఉన్నత న్యాయ స్థానంలో దాఖలైన రిట్ పిటిషన్లలో గడువులోగా తగు రీతిన కౌంటర్ దాఖలు చేయాలని, అదే విధంగా కోర్టు దిక్కరణ కేసుల్లో ఆలస్యము చేయ కుండా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. ఇక ముందు కోర్టు దిక్కరణ పిటిషన్లు ధాఖలైతే అందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జేసీ స్పష్టం చేశారు.